

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం


**Voice of the leader**

తెలుగు భాషా పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా అమ్మభాషను ఆదరించాలి. తెలుగు వెలగాలి. తెలుగు గెలవాలి.



వాతావరణం

31° 24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

బుధ 32° | గురు 30° | శుక్ర 31°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# నేనున్నాను

## టిడిపి శ్రేణులకు లోకేష్ భరోసా

తెలుగుదేశం పార్టీలో సాధారణ కార్యకర్తలకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఒక భరోసాగా నిలిచారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నేతృత్వంలో పార్టీని ముందుకు తీసుకెళ్ళేందుకు లోకేశ్ అహరహం శ్రమిస్తున్నారు. పార్టీలో ఒక సుశిక్షితుడైన సైనికునిలా వ్యవహరిస్తూ కార్యకర్తలకు మార్గదర్శనం వహిస్తున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో ఏ చిన్న సంఘటన జరిగినా లోకేష్ వెంటనే స్పందిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా వుంటున్నారు. పదునైన మాటలు, ఘాటైన విమర్శలతో లోకేశ్ ప్రత్యర్థులపై విరుచుకుపడుతుండటం పార్టీ శ్రేణులలో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఒకవైపు తాను పోటీచేయనున్న మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ వ్యవహారాలను స్వయంగా చూస్తుండటం, మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వున్న పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకోవటం లోకేశ్‌కు నిత్యకృత్యమయింది. రాష్ట్రంలోని అయిదు ప్రాంతాలలో ఒకే రోజు చోటుచేసుకున్న సంఘటనలపై లోకేశ్ స్పందించిన తీరు పార్టీ శ్రేణుల ప్రశంసలు అందుకుంటోంది. వంగవీటి మోహనరంగా వర్థంతి సందర్భంగా గుడివాడలో జరిగిన ఘటనను లోకేష్ ఖండించారు. పల్నాడు జిల్లా నూజెండ్లలో ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చివేయటం పట్ల లోకేష్ తీవ్రంగా స్పందించారు. అదే సమయంలో అన్నమయ్య జిల్లాలో కొండ్రెడ్డి కాన్వాయి పై వైసీపీ నాయకులు దాడి చేసి రివర్స్ కేసులు బనాయిస్తున్నారంటూ లోకేష్ విరుచుకుపడ్డారు. కొండ్రెడ్డి పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న పోలీసులను వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పుంగనూరు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి అవినీతిని ప్రశ్నించినందుకు నవీన్ యాదవ్ కుటుంబాన్ని వేధిస్తున్నారంటూ లోకేష్ పేర్కొన్నారు. నవీన్ యాదవ్ కుటుంబానికి పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణుల్లో మనోస్థైర్యాన్ని, ఉత్సాహాన్ని నింపుతూనే సామాన్య ప్రజానీకంతో లోకేష్ మమేకం అవుతున్న తీరు అందర్నీ ఆకట్టుకుంటోంది.

> “గుడివాడలో గడ్డం గ్యాంగుకు గుండుకొట్టించే రోజు దగ్గరలోనే వున్నది. టిడిపి నేతలపై వైసీపీ రౌడీలు రాళ్ళు వేసినా, దాడులు చేసినా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. మా దగ్గర అంతకంటే పెద్దరాళ్లే వున్నాయని వైసీపీ శ్రేణులు గుర్తుపెట్టుకోవాలి. - నారా లోకేష్

LISTEN WATCH

**అభిప్రాయం**

పరామర్శలకు వేళ్లే టిడిపి నాయకులను పోలీసులు అడ్డుకోవడం భావ్యమని భావిస్తున్నారా?



| 94% | 3% | 3% |
| --- | --- | --- |
| కాదు | అవును | చెప్పలేం |

రేపటి ప్రశ్న : రంగా వర్ధంతి కార్యక్రమాలలో వైసిపికి ఆశాభంగం కలిగిందా?

**చైతన్య దీపిక**



## వైఎస్ విగ్రహానికి మాల వేయని వంగవీటి

వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా సోమవారం వైసీపీ నాయకులకు గట్టి షాక్ తగిలింది. వంగవీటి రంగా తనయుడైన మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ తమ వెంట వున్నారని సంబరపడ్డ వైసీపీ నాయకులు కంగుతిన్నారు. రాధాకృష్ణను తమతో ర్యాలీగా తీసుకెళ్తున్న వైసీపీ నాయకులు వైఎస విగ్రం వద్ద పూలమాల వేసేందుకు వాహనశ్రేణిని నిలుపుదల చేశారు. అయితే వైఎస్ విగ్రహానికి పూలమాల వేసేందుకు నిరాకరించిన రాధాకృష్ణ కారులోనే కూర్చుండి పోయారు. ఈ పరిణామంతో వారంతా కంగుతిన్నారు. అక్కడి నుంచి నేరుగా వర్ధంతి సభలో రాధాకృష్ణ పాల్గొన్నారు. ఆ సభలో రాధాకృష్ణకు పదవులు ఇస్తామన్నా వద్దన్నారని వైసీపీ నేతల వ్యాఖ్యలకూ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. తనకు రంగా కొడుకు అన్నదానికంటే పెద్ద పదవి అక్కర్లేదన్నారు.

### కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE


అమరావతి పేజీ 4




వైసిపిది అస్తవ్యస్థ పాలన: నక్కా ఆనందబాబు

సంపాదకీయం పేజీ 8



రంగా వర్ధంతి కార్యక్రమాల్లో వైసిపికి ఆశాభంగం

ప్రజావాణి పేజీ 9



చంద్రబాబు పర్యటనతో వైసిపిలో వణుకు: గజపతిరాజు

చైతన్యరథం పేజీ 14



13 మందికి అమెరికాలో ఉద్యోగాలు: ఎస్ఆర్ఎం టిడిపి

చైతన్యరథం

https://www.telugudesam.org/

పోలీసు వ్యవస్థను ఇంతలా దిగజార్చిన ఘనత జగన్‌దే. ఎస్సీ కార్పొరేషన్ కింద అమలు జరగాల్సిన 26 పథకాలను రద్దు చేసి దళితుల కడుపు కొడుతున్నారు.

- వెలగపూడి రామకృష్ణ బాబు, ఎమ్మెల్యే విశాఖ ఈస్ట్



బుద్ధి చెప్పండి

తెలుసుకోండి

## వైసిపి పాలన ప్రజాసంక్షేమాన్ని విస్మరించింది

ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మాడుగుల నియోజకవర్గంలో నిర్వహించారు. దేవరాపల్లి మండలం గర్సింగి పంచాయతీ చిన గంగవరంలో 'రచ్చబండ' నిర్వహించారు. పైలా ప్రసాదరావు మాట్లాడుతూ వైసిపి ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. అనంతరం ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్, మండల టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజ్ఞప్తి

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు అన్నారు. డెంకాడ మండలం చింతలవలసలో నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎన్టీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల మదిలో నిలిచిపోయారని చెప్పారు. ప్రతిఒక్కరూ ఎన్టీఆర్ ఆశయసాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

సూచన

## చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే లలిత

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయనగరం జిల్లాలోని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్‌లు కష్టపడి పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, చంద్రబాబు నాయుడు సూచించారని శృంగవరపుకోట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ కోళ్ల లలిత కుమారి తెలిపారు. వచ్చే రోజుల్లో శృంగవరపుకోట నియోజకవర్గంలో మరిన్ని పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆమె కోరారు.



# వైసిపి ప్రభుత్వంలో దళితులకు అన్యాయం

-అనంతబాబుకు బెయిల్ ఇప్పించడం దుర్మార్గం

-శ్రీకాకుళం జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పిఎంజే బాబు

దళిత ఓట్లతో గద్దెనెక్కిన వైసిపి ప్రభుత్వం, అదే దళితులను అడుగడుగునా కించపరుస్తూ మోసం చేస్తోందని శ్రీకాకుళం జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు పిఎంజె బాబు విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని, అంబేద్కర్ విదేశీ విద్యాపథకం రద్దు చేసి, అంబేద్కర్ పేరు తొలగించి, వైఎస్సార్ విద్యా పథకంగా పేరు మార్చడం ముమ్మాటికీ అంబేద్కర్‌ని అవమానపరచడమేని ఆరోపించారు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైదన్నారు. హత్య కేసులో ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిలు ఇప్పించడంలో ప్రభుత్వం చొరవ చూపడం దారుణమైన చర్యగా అభివర్ణించారు. పొందూరు దళిత సర్పంచ్ లక్ష్మిని సొంత వైసిపి నేతలే అవమానించి వేధించడం, ఆ పార్టీకే చెల్లిందని విమర్శించారు. దళితులపై దాడులు ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గోర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రభంజనానికి మంత్రుల్లో వణుకు: అయ్యన్న

చంద్రబాబునాయుడికి వస్తున్న జన ప్రభంజనం చూసి మంత్రుల్లో వణుకుపుడుతోందని మాజీ మంత్రి, చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో రాజాం, బొబ్బిలి, విజయనగరంలో చంద్రబాబు రోడ్ షోలకు జన ప్రభంజనం కనిపిస్తోందన్నారు. ఎవరూ ఊహించని విధంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర ద్రోహులు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న మంత్రులేనని విమర్శించారు. జగన్ చెప్పిన ప్రతి విషయానికి ఊ కొడుతున్నారే తప్ప, అడ్డుచెప్పడం లేదన్నారు.

ఇదేం ఖర్మ

### ప్రశ్నిస్తే పదవులు పోతాయని భయం

విజయసాయిరెడ్డి అండ్ బ్యాచ్ ఈ మూడు జిల్లాల్లో గనులు, ఇసుక దోపిడితో పాటు విశాఖపట్నంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు దోచుకుపోతుంటే మీరు ఎప్పుడైనా ప్రశ్నించారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే పదవులు పోతాయని భయపడుతున్నారన్నారు.



## భూకబ్జాల్లో వైసిపి నేతలు: అచ్చెన్నాయుడు

రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ నేతలు భూకబ్జాల్లో మునిగితేలుతున్నారని, వారి ఆగడాలకు అడ్డూ, అపు లేకుండా పోతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారాపు అచ్చెన్నాయుడు సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. స్వాతంత్ర్యానికి పూర్వం (1946) నుంచి యడ్లపాడుమండలం కొండవీడు గ్రామ శివారు, చంఘీజ్‌ఖాన్‌పేటకు చెందిన రైతుల స్వాధీనంలో ఉన్న 260 ఎకరాలకు పైగా భూమి, ఒక్క కలం పోటుతో రాత్రికి రాత్రి దేవాదాయశాఖ పరం కావడం గమనార్హామని ఆయన పేర్కొన్నారు. జమీందార్ల నుంచి రైతులకు సంక్రమించిన భూమి కొన్ని దశాబ్దాల నుంచి వారిసాగులోనే ఉంది. రైతులకు ఇచ్చిన భూమి తిరిగి తమకు చెందాలని జమీందార్ వారసులు కొందరు కోర్టులకు వెళ్లినా, నిరాశే ఎదురైందని అన్నారు. తన నియోజకవర్గంలో జరుగుతున్న భూదోపిడీ గురించి ఆరోగ్యశాఖ మంత్రికి తెలియదా ఆయన ప్రశ్నించారు.




LISTEN

పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. పలాస నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ గౌతు శిరీష హాజరయ్యారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



అక్రమ ఆస్తుల కేసులో జైలు జీవితం తప్పించుకోవడానికి కేంద్రం వద్ద ప్రత్యేక హోదాను జగన్ తాకట్టు పెట్టాడు. మూడున్నరేళ్లు గడిచినా పోలవరం పూర్తి చేయలేకపోయారు

-బొరగం శ్రీనివాస్, పోలవరం నియోజకవర్గ కన్వీనర్

# మూడున్నరేళ్ల వైసిపి పాలనలో దళితులకు తీరని అన్యాయం

-క్రిస్మస్ కానుక రద్దు చేశారు
-టీడిపి ఇన్‌చార్జి యనమల కృష్ణుడు

తుని నియోజకవర్గం కోదాడ గ్రామం ఎస్సీ కాలనీలో గ్రామ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టీడిపి ఇన్‌చార్జి యనమల కృష్ణుడు ప్రజాభిప్రాయ పత్రాలు మీద ప్రజా సమస్యలు నోట్ చేసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసిపి ఈ మూడున్నరేళ్ల పాలనలో దళితులకే ఎక్కువ అన్యాయం జరిగిందన్నారు. క్రిస్మస్ కానుక రద్దు చేయడం దారుణం అన్నారు.



LISTEN

ఆక్వా రైతులు, వ్యవసాయదారుల సమస్యలపై ఉండి నియోజకవర్గలో ఎమ్మెల్యే మంతెన రామరాజు సైకిల్ యాత్ర ప్రారంభించారు. యాత్రలో రైతుల సమస్యలు తెలుసుకుంటున్నారు. టీడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్ అసమర్థ పాలనతో రాష్ట్ర అభివృద్ధి ఆగింది: సీతారామలక్ష్మి

ముఖ్యమంత్రి జగన్ అసమర్థ పాలనతో రాష్ట్ర అభివృద్ధి ఆగిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి విమర్శించారు. భీమవరం నియోజవర్గ పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని పట్టణంలోని 3, 10 వార్డులలో నిర్వహించారు. సీతారామలక్ష్మి మాట్లాడుతూ ధరలు తగ్గాలంటే చంద్రబాబు తిరిగిరావాలని ముక్తకంఠంతో చెబుతున్నారని తెలిపారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఉద్యోగులకు జీతాలు లేవు, రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించటం లేదన్నారు.

అంతా శూన్యం

### పేదలకు చేసింది ఏమీ లేదు

చంద్రబాబు పథకాలకు కొత్త పేర్లు పెట్టుకుని జగన్ ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకోవడం తప్ప పేదలకు ఒరగబెట్టిందేమీ లేదని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుచ్చిబాబు ఆరోపించారు. నడింపల్లి సుబ్బరాజు ఆధ్వర్యంలో చెయ్యేరులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది.

ప్రశ్నించాలి

### ఎక్కడకు వెళ్లినా ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటున్నారు

రావులపాలెంలో నియోజకవర్గ టీడిపి వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జిఎం హరీష్ బాలయోగి పాల్గొన్నారు. వ్యాపారుల నుంచి కార్మికుల వరకు ఎవరి దగ్గరకు వెళ్లినా ధరల పెరుగుదలతో వ్యాపారాలు కుదేలయ్యాయని వాపోతున్నారని హరీష్ చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందరి సమస్యలకు పరిష్కారం దొరుకు తుందని ఆయన వారికి భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



LISTEN

పింఛన్ల తొలగింపుపై అర్హులైన లబ్ధిదారులతో కలిసి కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

సంక్షిప్తం

ఇదేం పాలన

### టీడిపితోనే రాష్ట్రం అభివృద్ధి: ఎమ్మెల్యే రామరాజు

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. పాలకోడేరు మండలం విస్సాకోడేరులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఈ ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం గ్రామంలో రచ్చ బండ నిర్వహించారు. బొర్రా కోటేశ్వరావు, అరేపల్లి నాగలక్ష్మి, నాగరాజు, అల్లూరి విశ్వనాథ రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరసన

### తెలుగుదేశంలో హయాంలోనే రైతులకు న్యాయం

తెలుగుదేశం పార్టీ హయాంలోనే రైతులకు న్యాయం జరిగిందని తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి) అన్నారు. పెద తాడేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్ల బిగింపు నిరసిస్తూ తెలుగు రైతు ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. అన్నదాతలకు టీడిపి అండగా నిలబడితే జగన్ అధికారం చేపట్టాక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.

ప్రశ్నిద్దాం

### చంద్రబాబుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్: నల్లమిల్లి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలం చినపొలమూరులోని ఎన్టీఆర్ కాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఓవైపు ధరలు భారీగా పెరుగుతున్నా, మరోవైపు అభివృద్ధి కుంటుపడుతున్నా కనీస స్పందన లేని ప్రభుత్వమిది. సామాన్యుల పొట్టకొట్టి పైశాచిక ఆనందం పొందుతోంది.

- ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రి

# సాగులో సమస్యలను పరిష్కరించి అన్నదాతలను ఆదుకోండి: దేవదత్

రైతు పోరాటం

ధాన్యం కొనుగోలు చేయడంలో తాత్సారం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించక పోవడం, రంగు మారిన ధాన్యాన్ని కొనకపోవడం, ధాన్యంలో తేమ శాతాన్ని సాకుగా చూపి మద్దతు ధర ఇవ్వకపోవడం, తామరనల్లి, వేరుకుళ్లు వంటి తెగుళ్లతో మెట్ట, ఉద్యాన పంటల రైతులు నష్టపో వడం, వ్యవసాయ బోరుబావి మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయడం వంటి అనేక అంశాలపై ఉమ్మడి కృష్ణాజిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తిరువూరు నియోజకవర్గంలోని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలకు చెందిన అనేక మంది రైతులు పాల్గొన్నారు. టిడిపి తిరువూరు ఇన్‌చార్జి శావల దేవదత్ మాట్లాడుతూ ప్రభుత్వ పనికి మాలిన విధానాల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. రైతుల మెడలకు ఉరి తాళ్లు వేయడానికి జగన్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ విధానాల వల్ల రైతులు వ్యవసాయాన్ని వదులుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని, ప్రభుత్వం తన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని కోరారు.

విన్నపం

## విద్యుత్ అధికారికి వినతిపత్రం

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని టిడిపి నేత శావల దేవదత్ కోరారు. ఈ మేరకు విద్యుత్ శాఖ అధికారికి ఆయన వినతిపత్రం అందించారు. టిడిపి నేతలు పాల్గొన్నారు.




LISTEN

రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తిరువూరులోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట కృష్ణాజిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో పాల్గొన్న టిడిపి నేత శావల దేవదత్




LISTEN

తానా ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గంలోని పెద అవుటపల్లిలో జరిగిన చైతన్య స్రవంతి. ఉచిత మెగా వైద్య శిబిరాల్లో తానా రైతు రక్షణ కిట్లను ఆవిష్కరిస్తున్న దేవినేని ఉమా, కేశినేని చిన్ని

భరోసా

## వైసిపిది అస్త వ్యస్థ పాలన: నక్కా ఆనందబాబు

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహిస్తున్నదని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య తాండవిస్తున్నదని, నిత్యావసర ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందని, నిధుల దుర్వినియోగం జరుగుతున్నదని ఆరోపించారు. ఇసుక మాఫియా రెచ్చిపోయిందని ఆయన అంటూ రాజధాని రాజకీయాలతో అధికార పార్టీ పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. ప్రజలు తాగునీటి కోసం కూడా ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. నిలకడలేని పాలన వల్ల అవినితి పెరిగిపోయిందని పేర్కొన్నారు. పంచాయతీ నిధులు మొదలు, పేదోడి నోటి దగ్గర కూడు దాకా అంతా లూటీ చేస్తున్నారని, పెట్రోల్ ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగాయని విమర్శించారు. ఈ పరిస్థితులపై ప్రజలు కూడా స్పందించి నిరసన వ్యక్తం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. భట్టిప్రోలు మండలంలోని చింతమోటు, పెసర్లంక, పెదలంక గ్రామాలలో ప్రజల నుండి లిఖిత పూర్వకంగా పాంప్లెట్‌లో నమోదు చేసుకున్నారు. కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది

సంక్షిప్తం

అంజలి

## వంగవీటి రంగాకు టిడిపి నేతల నివాళి

వంగవీటి రంగా 34వ వర్ధంతి సందర్భంగా సోమవారం మచిలీపట్నంలోని ఆయన విగ్రహం వద్ద టిడిపి రాష్ట్ర నాయకుడు కొనకళ్ల బుల్లయ్య ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్యాయాన్ని ఎదిరించి పేదల పక్షాన పోరాడిన రంగా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. ఇప్పటికీ అయన ఆదర్శాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. ఆయన మార్గదర్శ కత్వంతో పయనించాలన్నారు.

ఆందోళన

## జగ్గయ్యపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

జగ్గయ్యపేట పట్టణంలోని డాంగే నగర్‌లో సోమవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అసమర్ధ పాలన గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి ప్రస్తుత అవినీతి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆవేదన

## రాజకీయ స్వార్థం కోసమే వైసిపి నేతల దాడులు

రాజకీయ స్వార్థం కోసం ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో వైసిపి కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేం దుకు చూస్తోందని, నూజెండ్లలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహ ధ్వంసానికి పాల్పడిందని టిడిపి నూజెండ్ల మండల అధ్యక్షుడు మీసాల మురళీ కృష్ణ యాదవ్ అన్నారు. నూజెండ్ల పార్కులోని ఎన్టీఆర్ విగ్రహంపై దాడి, ధ్వంసం వైసిపి మూకల అరాచకానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఆయన కోరారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



పేదల పింఛన్‌లు తొలగించడం అన్యాయం. టీడీపీ ప్రభుత్వ పాలనలో పేదలకు న్యాయం జరిగింది. వైసీపీ అధికారంలోకి పథకాల్లో కోతలతో అన్యాయం చేస్తున్నారు.

– పకబాక లక్ష్మి మాజీ కేంద్రమంత్రి

**పాలన మారాలి**

**తెలుసుకోండి**

## వైసిపి సర్కారు ప్రజలను మోసగిస్తోంది

కందుకూరు పట్టణ మహిళా కమిటీ ఆధ్వర్యంలో, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. పట్టణంలోని 14, 26వ వార్డుల్లో మహిళా కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వైసిపి పరిపాలనలో నిత్యావసర వస్తువుల ధరలు రెండు రెట్లు పెరిగాయని, అన్ని రకాలుగా ప్రజలను మోసం చేశారన్నారు. ఈసారి టీడీపిని గెలిపించాలని కోరారు.

**పిలుపు**

## ప్రజావ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం తడ మండలంలో టిడిపి నేతలు తడలోని టిడిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించాలని. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

**మంచి శకునం**

## టిడిపిలో చేరిన 150మంది యువకులు

కోవూరు మండలంలోని కోవూరు, చుండిగుంట, పడుగుపాడు గ్రామాల నుండి దాదాపుగా 150 మంది యువకులు టిడిపి పార్టీలో చేరారు. వీరికి కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దినేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.



LISTEN

ప్రకాశం జిల్లా తనకళ్లలో కదిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకట ప్రసాద్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

# చంద్రబాబు నాయుడి పర్యటనను విజయవంతం చేయాలి: ఇంటూరి, దివి

**మందిరోజ**

ఈనెల 28వ తేదీన కందుకూరు పట్టణంలో జరగనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ వలేటివారిపాలెం మండలంలో, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే దివి శివరాంతో కలిసి ఆయన పర్యటించారు. ప్రతి గ్రామానికి వెళ్లి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి, భారీగా జన సమీకరణ చేయాలని సూచించారు. కందుకూరు చరిత్రలో నిలిచిపోయేలా చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో, కందుకూరు నియోజకవర్గంలో వైసీపీ నేతల అవినీతి ఏ స్థాయిలో ఉందో చంద్రబాబుకు వివరిస్తామని చెప్పారు. ప్రజలు కూడా ఈ దుర్మార్గపు పాలనను వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీకి సంఘీభావం తెలపాలని కోరారు. ముఖ్యంగా విద్యావంతులు రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను గమనించి తెలుగుదేశం పార్టీకి. చంద్రబాబు నాయుడుకు మద్దతు పలకాలని ఇంటూరి నాగేశ్వరరావు కోరారు.

**ఆహ్వానించండి**

### చంద్రబాబుకు బ్రహ్మరథం

చంద్రబాబు రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని దివి శివరాం అన్నారు. చంద్రబాబు ఒక్కరే రాష్ట్రాన్ని బాగుచేయగలరని ప్రజలు నమ్ముతున్నారని. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌కు ప్రజలు బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



LISTEN

ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలంలోని వాగుమడుగు తదితర గ్రామాలలో ఇదేం తర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తదితరులు

## చంద్రబాబు పర్యటన జయప్రదం చేయాలి: ధర్మవరం సుబ్బారావు

నెల్లూరు జిల్లా, కోవూరు నియోజకవర్గాల పరిశీలకులుగా ధర్మవరం సుబ్బారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్మి బాధ్యతలు అప్పగించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 28న కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గంలో, 29వ తేదీ కావలి నియోజకవర్గంలో, 30వ తేదిన కోవూరు నియోజకవర్గాల్లో "ఇదేం కర్మ – మన రాష్ట్రానికి" రోడ్ షో, బహిరంగ సభలలో చంద్రబాబు పాల్గొననున్నారని చెప్పారు. ప్రజలు, టీడీపి గ్రామ, మండల , నియోజకవర్గ, జిల్లా పార్టీ నేతలు పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



అకాల వర్షానికి ధాన్యం పాడైపోయి రైతులు రోడ్డున పడితే ఈ రాష్ట్ర ప్రభుత్వం కనీస దయ కూడా చూపట్లేదు. నష్టపరిహారం ఇవ్వడానికి అనేక సాకులు చెబుతోంది.

- జి.తిప్పేస్వామి, ఎమ్మెల్సీ

## సంక్షిప్తంగా

పోరాటం

### తొలగించిన పింఛన్లను కొనసాగించాలి

తొలగించిన అవ్వతాతలు, వికలాంగుల పింఛన్లను యథావిధిగా కొనసాగించాలని శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు టీడీపీ నాయకులు నిరసన తెలిపారు. కార్యాలయం బయట భైఠాయించి నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ పింఛన్లను సరిగ్గా పెంచకపో వడమే కాకుండా, ఉన్న వాటిని తొలగిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు.

సమరం

### హిందూపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా హిందూపురం మునిసిపల్ ఒకటో వార్డులోని ఇందిరమ్మ కాలనీలో సోమవారం టీడీపీ నాయకులు పర్యటించారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అసమర్థ విధానాలను వివరించారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, రోడ్లు, డ్రెయినేజీలు లేక పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

ఆగ్రహం

### తెలుగు యువత నేతపై వైసిపి దాడికి ఖండన

పుంగనూరు నియోజకవర్గం గెడిదేపి గ్రామానికి చెందిన బీసీ నాయకుడు, తెలుగు యువత అధికార ప్రతినిధి, లాయర్ నవీన్‌కుమార్ యాదవ్‌పై వైసీపీ నాయకుల దాడిని టీడీపీ నాయకులు ఖండించారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా నవీన్‌కుమార్ యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేసి, కనీసం కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇవ్వకపోవడాన్ని టీడీపీ పుంగనూరు ఇన్‌చార్జి చల్లా బాబురెడ్డి ఖండించారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సోమవారం రాయదుర్గం నియోజకవర్గంలోని ఐదో వార్డులో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటిస్తున్న మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు

రైతుపోరు

### కడప కరెంట్ ఆఫీసు ఎదుట టిడిపి ఆందోళన

'రైతుల బోర్లకు మీటర్లు, రైతుల మెడకు ఉరితాళ్లు' కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు కడప విద్యుత్ ఎస్ఈ ఆఫీసు వద్ద నిరసనకు దిగారు. అనంతరం ఎస్ఈకి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కడప ఇన్‌చార్జి అమీర్‌బాబు మాట్లాడుతూ మీటర్ల విషయంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతు న్నారని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు రైతు కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిత్యావసర ధరలు పెంచేసి పేదల పొట్టకొట్టిన ప్రభుత్వమిది

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టీడిపి నేత భూపేష్ సుబ్బరామిరెడ్డి

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో సోమవారం టీడిపి నేతలు పర్యటించారు. టీడిపి జమ్మలమడుగు ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. తొలుత దస్తగిరి స్వామి, గూడుమస్తాన్ వల్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో ఇంటి పన్ను, కరెంట్, బస్సు చార్జీలు విపరీతంగా పెరిగాయన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్న రేళ్లయినా స్టీల్ ప్లాంట్ అని మభ్యపెట్టి నిరుద్యోగులకు మోసం చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పి, సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి నేతలు జంబాపురం రమణారెడ్డి, రాయల్ కిరణ్, 20వ వార్డు నాయకులు రఫీ, షేక్షావలి, నాగూర్ బాషా, గైబుసా, ఖాదర్ వలి, రఫీ, వాటర్ ప్లాంట్ అన్వర్, అమీర్, ఆజామ్, బేపరి షరీఫ్, మునేసులు పాల్గొన్నారు.

భరోసా

### ఇంటింటికీ తిరిగి ప్రచారం

'ఇదేం ఖర్మ'లో భాగంగా ఇంటింటికీ తిరిగిన భూపేష్ సుబ్బరామిరెడ్డి స్థాకుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అసమర్థ విధానాలను కరపత్రాల రూపంలో ప్రజలకు పంపిణీ చేశారు.



LISTEN

పుంగనూరులో వైసిపి నేతల దాడిలో గాయ పడిన టిడిపి నేత నవీన్ కుమార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న టిడిపి నేత చల్లా బాబురెడ్డి

చైతన్యరథం
https://www.telugudesam.org/

> చంద్రబాబు పర్యటనలకు వచ్చిన జనసందోహం చూసి ఉత్తరాంధ్ర మంత్రులు వాగుడు తగ్గించి అభివృద్ధి మీద దృష్టి పెట్టండి. నోరు మూసుకుని కూర్చున్న మంత్రులు ఉత్తరాంధ్ర ద్రోహులు.
> - అయ్యన్న పాత్రుడు, మాజీ మంత్రి





LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు.

స్పందన

## టిడిపిని గెలిపించాలి: ప్రకాశ్

వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్ అన్నారు. నిండ్ర మండలం పరిధిలోని కండ్రిగ గ్రామంలో సోమవారం మీకోసం మీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్ని పర్యటించారు. గ్రామంలోనే ప్రతి ఇంటికి వెళ్లే ప్రభుత్వ అసమర్థత పాలనను ప్రజలకు తెలియజేస్తూ వచ్చే ఎన్నికలలో టిడిపిని గెలిపించాలని ప్రచారం చేశారు. స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళి

## వంగవీటికి నారా లోకేష్ ఫౌండేషన్ నివాళులు

దివంగత నేత వంగవీటి రంగాకు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ సోమవారం కాకినాడలో ఘనంగా నివాళు లర్పించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగా ప్రజల హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటారని పేర్కొన్నారు. రంగా అందరి మనిషి అన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసి జనార్ధన్ కేరేజ్ ద్వారా అన్నదానం నిర్వహించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలోని జనార్ధన్ కేరేజ్ ద్వారా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సోమవారం 213వ రోజు కొనసాగింది. కార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డెక్కారు

# 108 వాహన సిబ్బందికి అందని జీతాలు

### ఉద్యోగుల్లో ఆందోళన, స్పష్టత ఇవ్వని అధికారులు మందులు కొరతే

ఆపద, అనారోగ్య సమయాల్లో 108 వాహనాల పాత్ర కీలకం. సంజీవనిలా ఉపయోగపడతాయి. ఇదే విషయాన్ని సీఎం జగన్ అన్ని వేదికల వద్ద చెప్పుకొస్తారు. తన తండ్రి రాజశేఖర్‌రెడ్డి మానసపుత్రికగా పేర్కొంటారు కానీ వాటిలో పనిచేస్తున్న సిబ్బందికి మాత్రం వేతనాలు అందజేయడం లేదు. నవంబర్ నెల వేతనాలు ఇప్పటికీ అందించలేదు. అధికారులను అడుగుతుంటే అదిగో ఇదిగో అని చెబుతున్నారు. కానీ స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. అసలు ఇస్తారా? ఇవ్వరా? అన్న అనుమానం వెంటాడుతోంది. ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయులు జీతాల కోసం రోడ్డెక్కారు. న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. వారికే ముఖం చాటేస్తుంటే కాంట్రాక్ట్ సిబ్బందిగా ఉన్న తమకు ఇస్తారా అన్నదే వారిబెంగ. మరోవైపు పండుగ సమీపిస్తోంది. గత రెండు నెలలుగా జీతాలు అందకపోయేసరికి కుటుంబ జీవనం కోసం బయట అప్పులు చేయాల్సి వచ్చిందని 108 సిబ్బంది చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 36 వాహనాలు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ వాహనాల్లో 90 మంది పైలెట్లు పనిచేస్తున్నారు. వైద్య విభాగాలకు సంబంధించి మరో 87 మంది విధులు నిర్వహిస్తున్నారు. పైలెట్లకు రూ.24 వేలు, ఇతర సిబ్బందికి రూ.26 వేలు అందించాల్సి ఉంది. రెండు నెలల పాటు రూ.కోటి వరకూ పెండింగ్‌లో ఉండిపోయాయి. దీంతో చిరుద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

వాహనాల్లో మందుల కొరత వేధిస్తోంది. సిరంజీలు అరకొరగా ఉన్నాయి. సిబ్బందికి గ్లౌజులు, మాస్కులు కూడా తగినంత లేవు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రుల గాయాలు శుభ్రం చేయడానికి అవసరమైన కాటన్, బ్యాండేజీలు, సైలైన్ సీసాలు (ఎన్ఎస్, ఆర్ఎల్‌డీ-25), తక్కువగా ఉన్నాయి. వాహనంలో ఆక్సిజన్ కూడా కొరత ఉంది. మందులు తక్కువగా ఉన్నా సిబ్బంది ఎలాగోలా నెట్టుకొస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం వారి సేవలను గుర్తించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వేతనాలు అందించాలని కోరుతున్నారు.

జనతా వస్త్రాలు

## జనవరి 1న చంద్రన్న సంక్రాంతి కానుక

అమెరికాలోని ఉయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి 1వ తేదిన పేదలకు చంద్రన్న సంక్రాంతి కానుక అందజేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు ఉయ్యూరు శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు వికాస్ నగర్ 3వ లైన్‌లో నున్న పాత వికాస్ హాస్టల్ ప్రాంగణంలో 1వ తేది సాయంత్రం 3.30కు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు 'అన్నగారి జనతా వస్త్రాలు' పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# టిడిపితోనే సామాన్యులకు మేలు: అమర్నాధరెడ్డి

టిడిపితోనే సామాన్యులకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి అమర్నాధరెడ్డి అన్నారు. స్థానిక పెద్దపంజాణి మండలం ముత్తుకూరు పంచాయతీ కేంద్రంలో టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వైసిపి సర్కార్‌లో నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని పేదులు, సామాన్యలు బతకలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఆయనకు అడుగడుగునా గ్రామస్తులు నీరాజనాలు పట్టారు. ఇంటింటికి కరపత్రాలను అందిస్తూ ప్రజావ్యతిరేక పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిపెట్టిన అమర్నాధరెడ్డి.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు

1822



లూయిూ పాశ్చర్ జయంతి. టీకాను కనుగొన్న ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. మొదటిసారిగా రేబిస్ వ్యాధి కోసం టీకా తయారు చేశారు.

వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

మంగళవారం, 27 డిసెంబర్ 2022

## 100

1923 – 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



రాజకీయ ఉద్దండులైన జ్యోతిబసు, రాజీవ్‌గాంధీ, ప్రకాష్‌సింగ్ బాదల్‌లతో ముఖ్యమంత్రి హోదాలో ఎన్‌టి రామారావు.

## అబద్ధాలకూ ఓ హద్దు ఉండాలి!

టీడిపి ప్రభుత్వం కంటే తక్కువ అప్పులు చేస్తూ ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం' జగన్ మొన్న కడపలో అన్న మాటలివి. నిజాలు తెలిస్తే ఎవరైనా నవ్విపోతారన్న జంకు కూడా లేకుండా బొంగడం జగన్‌కే చెల్లింది. తెచ్చిన అప్పులు ఎలా వాడారో లెక్కలు చెప్పకుండా రహస్యంగా ఉంచితే, ఎవరికి తెలియదన్న భ్రమలో జగన్ ఉండొచ్చు. ఇప్పటికీ ఏపీ ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలు, బహిరంగ మార్కెట్ నుంచి చేసిన అప్పులు నికర రుణ పరిమితిని ఎప్పుడో దాటేసింది. రూ.1.19.503 కోట్లు గ్యారంటీ రుణాలుగా 2022-23 బడ్జెట్లో చూపించారు. మరోవైపు గ్యారంటీల ద్వారా రుణాలు తెచ్చుకోవడానికి పరిమితిని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ రాబడితో పోలిస్తే 90 శాతం మీద గ్యారెంటీ ఇచ్చే అవకాశాన్ని 180 శాతానికి పెంచుకున్నది. తాజా సమాచారం ప్రకారం ఏపీ గ్యారంటీ రుణాలు రూ.1,61 లక్షల కోట్ల పైమాటేనట. 2021 మార్చి ఆఖరి వరకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీల ద్వారా రూ.86,259 కోట్లు వివిధ బ్యాంకుల నుంచి రుణాలుగా తీసుకున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరం చివరి వరకు ఒకటి 1,17,503 కోట్లు కార్పొరేషన్ రుణాలుగా తెచ్చినట్టు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం చెప్పింది. రహస్యంగా అప్పులు తెచ్చి, ఖర్చు పెట్టేస్తే తాను కళ్ళు మూసుకొని పాలు తాగితే ఎవరు చూడడం లేదులే అని పిల్లి అనుకున్న చందాన ఉంది వ్యవహారం.

## ఏపి ప్రభుత్వానికి డబ్బే ప్రధానం

ఏపీ ప్రభుత్వానికి డబ్బు తప్ప పర్యావరణ పరిరక్షణ పట్టడం లేదని ప్రముఖ పర్యావరణవేత్త, డాక్టర్ రాజేంద్ర సింగ్ అన్న మాటలు అక్షర సత్యాలు. రుషికొండ పరిస్థితి చూసి చలించిపోయి ఆయన మాటలు తప్పకుండా ఆవేదన కలిగించేవే. జరుగుతున్న విధ్వంసాన్ని కళ్ళారా చూశానని, ఎదురుగా ఉన్న ఆలయానికి వెళ్లి రాష్ట్ర పాలకులకు సరైన బుద్ధి కల్పించాలని, రుషికొండ ప్రాంతాన్ని రక్షించాలని కోరుకున్నట్టు చెప్పిన మాటలు గమనిస్తే పర్యావరణం విషయంలో ఆయన పడుతున్న ఆవేదనకు అద్దం పడుతోంది. సముద్రం మనిషికి జన్మనిచ్చిన తల్లి లాంటిదని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే భస్మాసుర హస్తం అవుతోందన్న రాజేంద్ర సింగ్ హితోక్తులు పాలకుల ఎలాగూ తలకెక్కవు.

## రంగా వర్ధంతి కార్యక్రమాల్లో వైసిపికి ఆశాభంగం




శ్రీనివాస ప్రసాద్

వంగవీటి మోహనరంగా వర్ధంతిని రాజకీయం చేయాలని భావించిన అధికారపార్టీకి ఆశాభంగమయింది. వివిధ ప్రాంతాలలో టీడిపి కార్యక్రమాలపై విధిస్తున్న ఆంక్షల తరహాలోనే రంగా వర్ధంతి కార్యక్రమాలలో టీడిపి నాయకులు పాల్గొనకుండా చూడాలని కొన్నిచోట్ల వైసీపీ నాయకులు ప్రయత్నించారు. అయితే రంగా అభిమానులు, సామాజికవర్గ పెద్దలు పలుచోట్ల టీడిపి నాయకులతో కలిసి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని నియోజకవర్గాలలో టీడిపి నాయకులతో



కలసి జనసేన శ్రేణులు సైతం రంగాకు నివాళి అర్పించాయి. మరికొన్ని చోట్ల వైసీపీ, జనసేన నాయకులు విడివిడిగా పాల్గొన్నారు. ప్రధానంగా గుడివాడ నియోజకవర్గంలో రంగా వర్ధంతి వేడుకలు వివాదాస్పదంగా మారాయి. గుడివాడలో రంగా వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అక్కడి టీడిపి ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆ క్రమంలోనే ఆదివారం అధికార పార్టీ వారుగా చెబుతున్న కొంతమంది రావితో పాటు మీడియా ప్రతినిధులపైనా దాడికి తెగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. రంగా వర్ధంతి వేడుకలో పాల్గొనేందుకు గుడివాడ బయలుదేరిన మాజీమంత్రి కొల్లు రవీంద్రను పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు రావి జోలికివస్తే తాటతీస్తాం అంటూ మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రంగా అభిమానులతో పాటు సామాజికవర్గ ప్రముఖులు రంగప్రవేశం చేసి రావికి అండగా నిలవడంతో టీడిపి ఆధ్వర్యంలో కార్యక్రమం సజావుగా పూర్తయింది. మరికొన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే తరహా పరిస్థితులు తలెత్తాయి. వంగవీటి రంగా తనయుడైన మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ, తన తండ్రి వర్ధంతిని రాజకీయం చేయకుండా హుందాగా వ్యవహరించడంతో ఉద్రిక్తతలకు తావులేకుండా కార్యక్రమాలు సజావుగా ముగిశాయి.

WATCH LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



21 రోజుల్లో ధాన్యం చెల్లింపులు సర్కార్ ఉత్తుత్తి మాటలే. పక్క రాష్ట్రాల్లో వారంలోపే చేతికి సొమ్ము. తరుగుతో 5కిలోలు దోపిడి. రవాణా, కూలీ, మిల్లింగ్ ఛార్జీలు పెండింగ్. 3 వేల కోట్ల బకాయిలు ఎప్పుడు ఇస్తారు?

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## ఏమన్నారంటే




### అరాచక శక్తులకు అడ్డుకట్ట వేయాలి: ధూళిపాళ్ల

రాష్ట్రంలో అరాచక శక్తులకు అడ్డుకట్ట వేయాలని టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. టిడిపి నాయకుడు రావి వెంకటేశ్వరావు, మీడియా మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో హోమ్ శాఖ ఉందో లేదో తెలియని పరిస్థితి నెలకొందని, కత్తులు పెట్రోల్ పట్టుకొని వీర విహారం చేసి దాడికి దిగిన వైసిపి గూండాలను వదిలి టిడిపి నాయకులు కార్యకర్తలు మీద లాఠీ చార్జి చేయటం దుర్మార్గమన్నారు. గుడివాడలో కాపు సామాజిక వర్గం రావికి అండగా ఉండటంతో కొడాలి నానికి భవిష్యత్ భయం మొదలైందన్నారు. కేంద్ర హెూం శాఖ రాష్ట్ర ప్రజల భద్రత ప్రజాస్వామ్య వ్యవస్థల రక్షణకి చర్యలు చేపట్టాలన్నారు.



### కొడాలి నానిని గుడివాడ నుంచి తరిమికొడతాం: రావి

గుడివాడ నుంచి కొడాలి నానిని తరిమి కొడతామని టిడిపి నేత రావి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. గుడివాడలో రంగా విగ్రహానికి రావి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం శ్రేణులు నివాళులర్పించారు. పార్టీ కార్యాలయానికి వెళ్లకుండా నేరుగా రంగా విగ్రహం దగ్గరకు వచ్చి రావి నివాళులర్పించారు. అనంతరం రావి మీడియాతో మాట్లాడారు. కొడాలి నాని గుడివాడలో రూ.5 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. రంగా స్ఫూర్తితో గుడివాడలో రౌడీయిజాన్ని అంతం చేస్తామన్నారు. టిడిపి శ్రేణుల జోలికొస్తే కొడాలి నాని నాలుక కోసేస్తామని హెచ్చరించారు. పోలీసులు వైసిపికి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు.



### చంద్రబాబు పర్యటనతో వైసిపిలో వణుకు: గజపతిరాజు

టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' ఉత్తరాంధ్ర పర్యటన విజయవంతంతో వైసిపిలో వణుకు మొదలైందని టిడిపి సీనియర్ నేత మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. పర్యటన విజయవంతం కాకుండా చేయడానికి వైసిపి అనేక ప్రయత్నాలు చేసిందన్నారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ మూడు రోజుల పర్యటనలో పోలీసులు, అధికారులు అందించిన సేవలు అభినందనీయమన్నారు. రాజ్యాంగాన్ని కాపాడడం కోసం ప్రజలు ఆలోచన చేస్తున్నారని, చంద్రబాబు పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అశోక్ గజపతిరాజు కృతజ్ఞతలు తెలిపారు.



### కొడాలికి ఓటమి భయం పట్టుకుంది: బుద్దా వెంకన్న

గుడివాడలో కొడాలి నానికి ఓటమి భయం పట్టుకుందని టిడిపి నేత బుద్దా వెంకన్న అన్నారు. అందుకే రౌడీ మూకలతో టీడీపీ నేతలపై దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. రంగా వర్ధంతి చేయవద్దని చెప్పడానికి నాని ఎవరని ప్రశ్నించారు. రంగా అన్ని వర్గాల గుండెల్లో నిలిచిన వ్యక్తి అని, తన తండ్రి పేరుతో కార్యక్రమాలు వద్దని చెప్పే అర్హత వంగవీటి రాధాకృష్ణకు మాత్రమే ఉందన్నారు. కాపులు, బీసీలు, దళితులు, కమ్మ అందరూ నానిని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ సారి గెలుస్తానని చెప్పే దమ్ము నానికి ఉందా? అని ప్రశ్నించారు. రాజకీయంగా, భౌతికంగా నానికి అంతిమ గడియలు దగ్గర పడ్డాయని హెచ్చరించారు.

## ఇదేం ఖర్మ



LISTEN

పెనుమంట్ర-వీరవాసరం ఆర్అండ్‌బి రహదారి విస్తరణకు నిధులు వచ్చినా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. వర్షం కురిసిన ప్రతిసారీ ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు.



LISTEN

వాతావరణంలో వచ్చిన మార్పులతో రైతుల్లో కలవరం మొదలైంది. ఆదివారం సాయంత్రం వాన కురిసింది. మామిడి, దోస, వరి పంటలు సాగు చేసిన కర్షకులు ఆందోళన చెందుతున్నారు.

# దాహార్తిని తీర్చండి మహాప్రభో

## వంగర మండల ప్రజల ఆవేదన




అభివృద్ధిలో ఆంధ్ర మొదటి స్థానంలో ఉందని గొప్పలు చెప్పకుంటున్న ప్రభుత్వం కనీసం తాగునీరు కూడా అందించటం లేదని వంగర మండల ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల ముందు ఇచ్చినా హామీలన్ని గాల్లో కలిసిపోయాయని ధ్వజమెత్తారు. విజయనగరం జిల్లా వంగర మండలం చిన్నరాజులగుమ్మడ, పెద్దరాజుల గుమ్మడ, తలగాం, శివ్వాం, కొండచాకరాపల్లి తదితర గ్రామాల్లో తాగునీటి పథకాలు ఉన్నప్పటికీ చుక్కనీరు ఇవ్వడం లేదు. ఆయా గ్రామాల మహిళలు సమీపంలోని నాగావళిలో చెలమల నుంచి, కొండచాకరాపల్లి గ్రామస్తులు సువర్ణముఖిలో నిత్యం నీరు తోడుకుని దాహం తీర్చుకుంటున్నారు. కొప్పరలో పదేళ్ల కిందట రూ.12 లక్షలతో నిర్మించిన తాగునీటి పథకం నుంచి ఇంతవరకు చుక్కనీరు ఇవ్వడం లేదని, సమీపంలోని బోరు నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంగర మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వద్ద ప్రస్తావించగా అన్ని గ్రామాల్లో జలజీవన్ నిధులతో మంచినీటి పథకాలకు మరమ్మతులు చేసి తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ దాహార్తి తీర్చాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

ఉసిరిలో నారింజ పండ్ల కన్నా 20 శాతం ఎక్కువ పోషకాలు ఉంటాయి. చర్మపు ముడుతలను నివారిస్తుంది. ఖాళీ కడుపుతో ఉసిరిని తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచిదని డాక్టర్లు చెబుతున్నారు



# ఆరోగ్య సిరి: ఉసిరి

ఉసిరికాయ అంటే కేవలం తినడానికి పనికొచ్చే కాయే అని భావిస్తారు. కానీ ఉసిరిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయని, ఎన్నో అనారోగ్య సమస్యలను అరికట్టవచ్చని చాలామందికి తెలియదు. ఆ వారం హెల్త్ స్పెషల్‌లో ఉసిరి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఏంటో చూద్దాం.

'కరతలామలకం' అనే మాట వినే ఉంటారు. కరతలం' అంటే అరచేయి, ఆమలకం' అంటే ఉసిరి. అంటే 'అరచేతిలో ఉసిరికాయ' అని అర్థం. ఈ మాటను 'గొప్ప నైపుణ్యం కలవాళ్లు' అని చెప్పడానికి వాడతారు. దాన్నిబట్టి ఉసిరి ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు. సంస్కృతంలో ఉసిరిని 'అమలకి' అంటారు. అంటే 'జీవన మకరందం' అని. ఎందుకంటే ఇది శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది కాబట్టి ఆయుర్వేదంలో దీన్ని 'అమృత ఫలం' అని పిలుస్తారు. ఎందుకంటే ఒక ఉసిరికాయ రెండు సంత్రా పండ్లకు సమానం. అంటే అందులో 700 గ్రాములకు పైగా విటమిన్-సి ఉంటుంది. తిన్న ఫుడ్‌ని జీర్ణం అయ్యేటట్టు చేయడంలో విటమిన్-సిది కీ రోల్. ఉసిరి రెగ్యులర్‌గా తింటే, తిన్నఫుడ్లో నుంచి ఐరన్‌ని గ్రహిస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్‌ను పోగొడుతుంది. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఉసిరికాయను రోజూ తినడం వల్ల చురుకుగా ఉంటారు. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. అలాగే నాడీ వ్యవస్థ పనితీరు కూడా మెరుగుపడుతుంది. ఇంద్రియాలను బలంగా చేస్తుంది. దీన్ని శ్వాస సమస్యల ట్రీట్మెంటకు కూడా వాడతారు. కంటిచూపును కూడా ఉసిరి మెరుగుపరుస్తుంది. అందుకే దీన్ని సంస్కృతంలో 'చక్షుశ్య' అంటారు. అంటే కంటి చూపు అని అర్థం. ఇవేకాక మరోన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉసిరిలో ఉన్నాయి.



## ఆరోగ్య చిట్కాలు

**1** ఉసిరి జ్యూస్ తాగడం వల్ల బరువు తగ్గవచ్చు. చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. ఇది శరీర బరువును అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.



**2** ఉసిరి రసం రోజూ తాగడం వల్ల డయాబెటిస్ సమస్యను తొలగించుకోవచ్చు ఉసిరి రసం చర్మంపై నల్లటి మచ్చలను తొలగించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.



**3** వేసవి వేడి నుంచి ఉపశమనం పొందడం కోసం ఉసిరి రసం తాగడం మంచిది. ఉసిరి రసం కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని చెబుతున్నారు వైద్యులు.

## హెల్త్ డెస్క్

### నెలసరి సమస్యలను నియంత్రించే ఉసిరి



ఉసిరితో ఎన్నో ప్రయోజనాలున్నాయి. ఉసిరిలో విటమిన్-సి ఎంతో మేలు చేస్తుంది. ఆడపిల్లల్లో నెలసరి సమస్యలు తగ్గించడానికి కూడా ఉసిరికాయ రసం ఎంతగానో తోడ్పడుతుంది.

మొటిమల నివారణకు కూడా ఉసిరికాయ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఫేషియల్ చేసుకుంటున్నప్పుడు ఉసిరికాయ పొడిని మిక్స్ చేసి ముఖానికి అద్దుకోవడం వల్ల ఈ సమస్యను నివారించవచ్చు. అయితే ఉసిరిని తగుమాత్రమే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే అనర్థాలు కూడా ఉన్నాయి. అందుకే ఉసిరిని ఆహారంలో కొద్ది భాగంగానే తీసుకోవాలి తప్పితే ఎక్కువగా ఇష్టం వచ్చినట్లు తినకూడదు.

## ఆస్వాదిస్తూ ఆరోగ్యాన్ని పొందుదాం



ఆరోగ్యాన్నిచ్చే బంగారం ఉసిరి. రోజుకో ఉసిరి పచ్చడిముద్ద తింటే చాలు. వృద్ధాప్యం పారిపోతుందట. అసలు ఉసిరి అరచేతిలో ఉంచుకుంటే ఆరోగ్యసిరి వచ్చేస్తుందంట. ఉసిరి పలావ్ తింటూ కొత్త రుచులను ఆస్వాదిస్తూ ఆరోగ్యాన్ని సంపాదించుకుందాం.

ఉసిరి పలావ్ ఎలా చేయాలంటే ఒక గిన్నెలో బాస్మతి బియ్యం కడిగి, నానబెట్టాలి. జాజికాయ, సోంపు, లవంగాలు, జాపత్రి, దాల్చినచెక్క ధనియాలు, యాలకులు, అనాస పువ్వులను రోటిలోవేసి కచ్చాపచ్చాగా దంచి పక్కన పెట్టాలి. ప్రెజర్ కుక్కర్‌లో నూనె వేడి చేసి, దంచిన మసాలాలు, అందులో ద్రాక్ష వేసి కాసేపు వేయించాలి. తరువాత పచ్చిమిర్చి, కరివేపాకు, ఉల్లిగడ్డ తరుగు వేసి వేగించాలి. తరువాత క్యారెట్, ఉసిరికాయ తురుము, నానబెట్టిన బటానీలు వేసి కలపాలి. తర్వాత ఉప్పు వేసి కలపాలి. రెండు నిమిషాల తర్వాత బియ్యానికి సరిపడా (మూడు కప్పులు) నీళ్లు పోయాలి. నీళ్లు బాగా మరిగాక, అందులో నానబెట్టి, వడకట్టిన బియ్యం వేయాలి. కుక్కర్ మూతపెట్టి ఇరవై నిమిషాలు ఉడికిస్తే వేడివేడిగా ఉసిరి పలావ్ రెడీ.



చైతన్యరథం

https://www.telugudesam.org/

తెలంగాణ రాజకీయాల్లోకి టిడిపి వచ్చేందుకు కెసిఆర్ అవకాశం ఇచ్చారు. ఏపిలో కెసిఆర్ ప్రభావం చూపుతారో లేదో కాని, తెలంగాణలో చంద్రబాబు ప్రభావం ఉంటుంది

-జగ్గారెడ్డి, టికాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్





# చైనాను నియంత్రించే చర్యలకు సరిహద్దులో ఔట్ పోస్టులు

డిసెంబర్ 9న తవాంగ్‌లో జరిగిన తరహాలోనే భవిష్యత్తులో చైనా చొరబాట్లకు ప్రయత్నిస్తే అడ్డుకునేందుకు ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) నియంత్రణ రేఖ (ఎల్ఏసీ)లో అదనపు సరిహద్దు పోస్టులను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. డిసెంబరు 9న భారత-చైనా సైన్యాల మధ్య తాజా ఘర్షణ జరిగిన యాంగ్జీ పీఠభూమిలోని ప్రాంతాల్లో ఈ కొత్త ఐటీబీటీ ఆర్డర్ పోస్టలను నిర్మించబోతున్నారు. చైనీస్ పీఎల్ఏ ఈ సున్నితమైన ప్రదేశాలలో కొన్నింటికి సమీపంలో క్లిష్టమైన మౌలిక సదుపాయాలు, ఫ్రంట్‌లైన్ నిర్మాణాలను నిర్మించింది. తవాంగ్ వాస్తవ నియంత్రణ రేఖలో అత్యంత సున్నితమైన రంగాల్లో ఒకటి. గతవారం జరిగిన సమావేశంలో, ఐటీబీపీ బ్రాస్ అదనపు అవుట్‌పోస్టులు సహా అనేక చర్యల గురించి చర్చించారని ఐటీబీపీ అధికారి ఒకరు చెప్పినట్లు ది టెలిగ్రాఫ్ పేర్కొంది. తవాంగ్ సెక్టార్‌లో డిసెంబర్ 9న జరిగిన ఘర్షణకు ముందు నెలల తరబడి 'బ్రజెన్' దూకుడును ప్రదర్శిస్తున్న పీఎల్ఏతో చైనా తన ఉద్దేశాన్ని స్పష్టంగా తెలియజేసిందని, భారత సైన్యం, ఐటీబీపీ చైనా సైనికులను ఫ్లకార్డులతో హెచ్చరించేలా చేసిందని ఐటీబీపీ అధికారులను ఉటంకిస్తూ టెలిగ్రాఫ్ పేర్కొంది. తాజా (డిసెంబర్ 9) ఎన్‌కౌంటర్ సమయంలో మన సైనికులు తీవ్రంగా పోరాడారు. చైనీయులు చేసిన అతిక్రమణ బిడ్‌ను విఫలం చేశారన్నారాయన. భారతదేశం, చైనాలను విభజించే 3,488 కి.మీ ఎల్ఏసీలో తూర్పు సెక్టార్‌లో 1,346 కి.మీ.ప్రదేశం ప్రస్తుతం ఉద్రిక్తలకు కేంద్రంగా మారింది.

హర్షం

## 30న బెంగాల్ వందేభారత్ రైలు ప్రారంభం

రద్దీగా ఉండే హౌరా-న్యూ జల్‌పైగురి మార్గంలో పశ్చిమ బెంగాల్‌లోని మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 30న ప్రధాని మోదీ ప్రారంభిస్తారని తూర్పు రైల్వే సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఆధునిక ప్యాసింజర్ సౌకర్యాలతో ఈ సూపర్‌ఫాస్ట్ రైలు రెండు దశలలో 7.5 గంటల సమయం పడుతుందని రైల్వే ప్రతినిధి ఏకలబ్య తెలిపారు.



చేయూత

## గ్వాలియర్‌లో వాజ్‌పేయి స్మారక కేంద్రం

గ్వాలియర్‌లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి భారీ విగ్రహాన్ని నెలకొల్పడంతోపాటు ఆయన స్మారక చిహ్నంగా పరిశోధనా కేంద్రాన్ని కూడా నిర్మిస్తామని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. దివంగత నేత 98వ జయంతి సందర్భంగా 'గ్వాలియర్ గౌరవ్ దివస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.



చలిచలి

## ఉత్తర భారతాన్ని వణికిస్తున్న మంచు

ఉత్తర భారతదేశం తీవ్రమైన చలిగాలులతో వణికిపోతోంది. రాజస్థాన్‌లోని చురులో సోమవారం గడ్డకట్టే స్థితికి ఉష్ణోగ్రత పడిపోయింది. రాజస్థాన్‌లోని చురు జిల్లా, థార్ ఎడారికి సమీపంలో ఉంది. ఉష్ణోగ్రత సున్నా డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయినందున ఈ సీజన్‌లో అత్యంత శీతాకాలపు రోజును నమోదు చేసింది. మౌంట్ అబూలో ఉష్ణోగ్రత ఘనీభవన స్థాయికి చేరింది.

వదలా..

## లాలు ప్రసాద్ యాదవ్‌పై రైల్వే కుంభకోణం కేసు రీఓపెన్



బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌పై అవినీతి కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) తిరిగి తెరిచింది. బిహార్ తిరోగమనంలో అతని పార్టీ నితీష్‌కుమార్‌కు చెందిన జనతాతో జతకట్టింది.కేంద్రంలో యూపీఏ ప్రభుత్వంలో రైల్వే మంత్రిగా ఉన్న రైల్వే ప్రాజెక్టుల కేటాయింపులో అవినీతి ఆరోపణలపై 2018లో లాలూపై సీబీఐ విచారణ ప్రారంభించింది. ఆరోపణలపై కేసు నమోదు చేయబడలేదని సీబీఐ వర్గాలు చెప్పడంతో మే 2021లో విచారణ ముగిసింది. యాదవ్‌తో పాటు, అతని కుమారుడు, బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, కుమార్తెలు చందా యాదవ్, రాగిణి యాదవ్‌లు ఈ కేసులో ఉన్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స తర్వాత లాలూ కోలుకుంటున్నారు.

నేరాలు

## ఐసిఐసిఐ బ్యాంకు కుంభకోణంలో ధూత్ అరెస్టు

ఐసీఐసీఐ బ్యాంకు రుణాల్లో మోసం చేసిన కేసులో వీడియోకాన్ గ్రూప్ వ్యవస్థాపకుడు వేణుగోపాల్ ధూత్‌ను సీబీఐ సోమవారం అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈవో, ఎండీ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌లను సీబీఐ కస్టడీలోకి తీసుకున్న దాదాపు మూడు రోజుల తర్వాత 71 ఏళ్ల ధూత్‌ను ముంబైలో అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. నేరపూరిత కుట్ర, నిబంధనలకు సంబంధించి ఐపీసీ సెక్షన్ల కింద వీరిపై ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా పేర్కొంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## ప్రపంచం



మేం స్వేచ్ఛకోసం పోరాడుతున్నాం. కాబట్టి చాలా త్యాగాలు చేయాల్సి ఉంటుంది. మేము అద్భుతాల కోసం ఎదురుచూడం మేమే వాటిని సృష్టిస్తాం.

- జెలెన్‌స్కీ ఉక్రెయిన్ అధ్యక్షుడు



LISTEN

తెల్లటి దట్టమైన దుప్పటి కింద వీధులు ఉండటంతో 200,000 కంటే ఎక్కువ మంది ఆదివారం విద్యుత్‌ను కోల్పోయారు. నార్త్ కరోలినాలో 6,500 మంది విద్యుత్ లేక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు.

# అమెరికా అతలాకుతలం

## మంచు తుపాను ధాటికి 34 మంది మృతి

ఎన్నో ఆశలతో కొత్త సంవత్సరంలో అడుగిడేందుకు ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తున్న అమెరికన్లకు యేడాది ముగింపు విషాదభరితంగా మారింది. నిన్నటి వరకు కరోనా మహమ్మారి బారిన పడి విలవిలలాడిన అగ్రరాజ్యాన్ని నేడు భయంకర మంచు తుపాను వణికిస్తోంది. అనేక నగరాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి నగరాలు చిమ్మచీకటిలో ఉండిపోయాయి. దేశంలో  మంచు తుపాను కారణంగా జాతీయ రహదారులన్నీ మూతపడ్డాయి. ఎదురుగాయ ఏముందో కూడా కానరాని చీకట్లు కమ్ముకున్నాయి. అనేక ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించిన మంచు తుపానుకు 34 మందికి పైగా మరణించారు. వేడినీళు కూడా గడ్డకట్టే విధంగా అలముకున్న చల్లదనంతో దేశం వణికిపోతోంది. మైనస్ డిగ్రీల చల్లదనం ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. కెనడా సమీపంలోని గ్రేట్ లేక్స్ నుంచి మెక్సికో సరిహద్దు వెంబడి రియో గ్రాండే వరకు మంచు తుపాను విస్తరించి ఉంది.అమెరికా జనాభాలో 60 శాతం మందిపై ఈ తుపాను ప్రభావం పడింది. ఇప్పటికే వేలాది విమానాల రద్దయ్యాయి. హోరు గాలులు, మంచుతో సహా మంచు తుపాను ప్రజల జీవన పరిస్థితులను కదిలిస్తోంది. ఆదివారం దాదాపు 1,707 దేశీయ, అంతర్జాతీయ విమానాలు రద్దయ్యాయి. మంగళవారం ఉదయం వరకు విమానాశ్రయాన్ని మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. బఫెలో నయాగరా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం ఉదయం మంచు మొత్తం 109 సెంటీమీటర్లుగా నమోదైందని నేషనల్ వెదర్ సర్వీస్ తెలిపింది. డేలైట్ కార్లు దాదాపు 6 అడుగుల మందాన మంచుగడ్డలు వేలకొద్దీ ఇళ్లను కప్పేశాయి. మంగళవారం ఉదయం వరకు కొన్ని ప్రాంతాల్లో అదనంగా 1 నుంచి 2 అడుగుల మంచు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

### పాక్‌లో ఉగ్రదాడుల్లో ఆర్మీ సిబ్బంది మృతి

పాకిస్థాన్‌లోని సమస్యాత్మక నైరుతి బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదులతో ఆదివారం జరిగిన రెండు వేర్వేరు ఘర్షణల్లో ఒక అధికారి సహా కనీసం ఆరుగురు ఆర్మీ సిబ్బంది మరణించారు. ప్రావిన్స్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉగ్రవాదులు జరిపిన వరుస గ్రెనేడ్ దాడుల్లో 15 మంది గాయపడ్డారు. బలూచిస్థాన్‌లోని కహాన్ ప్రాంతంలో క్లియరెన్స్ ఆపరేషన్‌లో ఐదుగురు సైనికులు ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ పేలుడులో మరణించారు.

### ఆఫ్ఘాన్‌లో విద్యార్థుల తరగతుల బహిష్కరణ

బాలికలకు యూనివర్సిటీ విద్యను తాలిబాన్ నిషేధించడంతో ఆఫ్ఘనిస్థాన్‌లోని విద్యార్థులు తమ తరగతులను బహిష్కరించారు. మహిళల విద్యపై నిషేధాన్ని ఉపసంహరించుకోకపోతే తాము తరగతులకు హాజరుకాబోమని విద్యార్థులు ప్రకటించారు. తాలిబన్ల నిర్ణయం దురదృష్టకరమని, ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవాలని తాలిబాన్లను అనేకమంది అధ్యాపకులు కోరారు.



నేపాల్ ప్రధానిగా మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ నేత ప్రచండ నియమితులయ్యారు. గత నెలలో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి మెజారిటీ రాకపోవడంతో హంగ్ పార్లమెంట్ ఏర్పడిన నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంతో పొత్తుపెట్టుకుని ప్రచండ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకానున్నదని అధికార వర్గాలు తెలిపాయి.

రెడీ

### భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధం: చైనా

భారత్‌తో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో చైనా, భారత సైనికుల మధ్య ఘర్షణ జరిగిన వారాల తర్వాత ఆయన తొలిసారి భారత్‌తో సంబంధాల విషయమై మాట్లాడారు.



యుద్ధం

### తైవాన్ చుట్టూ యుద్ధ విమానాల మోహరింపు

తైవాన్ చుట్టూ వారాంతపు సైనిక విన్యాసాలలో చైనా 71 యుద్ధ విమానాలను మోహరించినట్లు తైపీ రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. ఇందులో ఇప్పటి వరకు రోజువారీ అతిపెద్ద చొరబాటులో డజన్ల కొద్దీ ఫైటర్ జెట్‌లు ఉన్నాయి. అమెరికాతో కలిసి తైవాన్ ద్వీపం చేస్తున్న రెచ్చగొట్టే చర్యలకు ప్రతిస్పందనగా తాము తైవాన్ తీరంలో సైనిక విన్యాసాలు చేపట్టామని పీపుల్ లిబరేషన్ ప్రకటించింది.

# చిత్రం

చైతన్యరథం

https://www.telugudesam.org/

'నాకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన జీవనాన్ని అందించిన నా ప్రియుడు జాకీ భగ్నానీకి పుట్టినరోజు శుభాకాంక్షలు. జీవితంలో నువ్వు కోరుకున్నవన్నీ నెరవేరాలని కోరుకుంటున్నాను'

– రకుల్ ప్రీత్ సింగ్, నటి





8

జనవరి 8న యశ్ పుట్టినరోజు కావడంతో అతని కొత్త సినిమా ప్రకటన కోసం ఆయన అభిమానులు ఎదురుచూస్తున్నారు.



## కీర్తి, సినీ గ్లామర్ శాశ్వతం కాదు వ్యక్తిత్వమే శాశ్వతం

దర్శకుడు కృష్ణవంశీతో 'నేనొక నటుణ్ని' షాయరీ అనుభవాన్ని వివరిస్తూ చిరు వ్యక్తిగత విషయాలు పంచుకున్నారు. 'ఇంతకాలం నాకేంటి? నా కుటుంబానికేంటి? అనే కోణంలోనే ఆలోచించా. ఇక అది చాలు. నా కుటుంబ సభ్యులూ అత్యున్నత స్థానంలో ఉన్నారు. భగవంతుడు అనుకున్నదాని కంటే ఎక్కువే ఇచ్చాడు. సమాజానికి తిరిగి ఇవ్వాలనుకుంటున్నా'నని ప్రముఖ నటుడు చిరంజీవి అన్నారు. 'సమాజానికి ఇప్పటి వరకూ ఇచ్చింది చాలా తక్కువ. ఇంకా ఇవ్వాల్సింది చాలా ఉంది. కీర్తి, సినిమా గ్లామర్ శాశ్వతం కాదు వ్యక్తిత్వమే శాశ్వతమని నేను నమ్ముతా' అని అన్నారు. సామాజిక కార్యక్రమాలను ఇంకా పెద్దఎత్తున చేపట్టనున్నట్లు చెప్పారు.



## కూతుళ్లు వచ్చాకే చలపతిరావు అంత్యక్రియలు

తన తండ్రి చలపతిరావు శనివారం రాత్రి భోజనం చేసే వరకు బాగానే ఉన్నారని, తర్వాత ఒక్కసారిగా కుప్పకూలిపోయారని చలపతిరావు కుమారుడు దర్శకుడు, నిర్మాత, నటుడు, రవిబాబు వెల్లడించారు. తమ చెల్లెల్లిద్దరూ అమెరికాలో ఉన్నారని, వారు రావడానికి టిక్కెట్లు దొరకడం లేటయిందన్నారు. వారంతా మంగళవారం రాత్రికి ఇండియాకు చేరుకుంటారని, మంగళవారం వరకు మహాప్రస్థానంలో ఫ్రీజర్‌లో పార్థివదేహాన్ని ఉంచుతామని వెల్లడించారాయన. అంత్యక్రియలు బుధవారం నిర్వహిస్తామన్నారు. ఆయన మరణ వార్తతో నటీనటులు, సినీ ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి టి20 మ్యాచ్ జనవరి 3న జరగనుంది.



## జాతీయ బాక్సింగ్ ఛాంప్‌గా నిఖత్ జరీన్ ఫైనల్స్‌లో ఘనవిజయం

యువ బాక్సర్ నిఖత్ జరీన్ జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అదరగొట్టింది. మధ్యప్రదేశ్ భోపాల్ వేదికగా జరుగుతున్న జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 50 కేజీల విభాగంలో పోటీపడిన నిఖత్ జరీన్ ప్రత్యర్థి అనామికకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. వరుసగా అన్ని బౌట్లలో విజయం సాధిస్తూ టైటిల్‌ను సొంతం చేసుకున్నది. ఫైనల్స్‌లో రైల్వేస్‌కు చెందిన అనామికను 4-1 తేడాతో ఓడించి జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నది.

### రేపటి మ్యాచ్‌లు

ఆస్ట్రేలియా x సౌతాఫ్రికా
(2వ టెస్ట్ మ్యాచ్ – ఉ.7.20 నుంచి)

## డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో భారత్ ఇంకా ఎన్ని మ్యాచ్‌లు గెలవాలంటే



రెండో టెస్టులో బంగ్లాదేశ్ నిర్దేశించిన 145 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో నువ్వా నేనా అన్నట్టు సాగిన పోరులో శ్రేయాస్ అయ్యర్, రవిచంద్రన్ అశ్విన్ రాణించడంతో మూడు వికెట్ల తేడాతో టీమిండియా విజయం సాధించింది. దీంతో టెస్టు సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. అయితే ఇప్పుడు టీమిండియా ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఆడుతుందా లేదా అన్నదానిపై చర్చ నడుస్తోంది.
ఈ సిరీస్‌లో ఒక్క ఓటమి ఎదురైనా భారత్ ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు కఠినతరం అయ్యేది. ఈ సిరీస్ గెలవడంతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకొని వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రేసులో నిలిచింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా ఫైనల్స్‌లో తమ స్థానాన్ని దాదాపుగా ఖాయం చేసుకుంది. అయితే రెండో స్థానం కోసం భారత్‌కు దక్షిణాఫ్రికా నుంచి సవాలు ఎదురైంది. కాబట్టి స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను భారత్ కచ్చితంగా గెలవాలి. ఈ నాలుగు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియా 4-0తో గెలిస్తే ఫైనల్ ఆడడం ఖాయం. లేదా ఈ సిరీస్‌ను 3-1 తేడాతో టీమిండియా కైవసం చేసుకున్నా ఫైనల్‌లోకి ప్రవేశించడం ఖాయంగా ఉంటుంది. అయితే ఇది కాకుండా సిరీస్ డ్రాగా ముగిసినా లేదా భారత్ సిరీస్ ఓడినా ఫైనల్ చేరడం అనుమానమే. భారత్‌కు పోటీగా ఉన్న దక్షిణాఫ్రికా కూడా మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సొంతగడ్డపై భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగు టెస్ట్ సిరీస్ ఫిబ్రవరి 9 నుంచి మొదలుకానుంది.

చైతన్యరథం



వంగవీటి మోహన్‌రంగా పేదల పెన్నిధి. 34 సంవత్సరాలుగా ప్రజలు రంగాను గుండెల్లో పెట్టుకున్నారు. రంగా బిడ్డగా ఆయన ఆశయసాధన కోసం కృషి చేస్తా.

- వంగవీటి రాధాకృష్ణ, మాజీ ఎమ్మెల్యే

40 వసంతాల తెలుగుదేశం

# 13 మందికి అమెరికాలో ఉద్యోగాలు: ఎన్‌ఆర్‌ఐ టిడిపి

తెలుగుదేశం పార్టీ ఎన్‌ఆర్‌ఐ విభాగం ఆధ్వర్యంలో 13 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఎన్‌ఆర్‌ఐ విభాగం గత కొంతకాలంగా టీచర్లు, ఎంబిఎ, ఇంజనీరింగ్, ఇతర టెక్నికల్ కోర్సులలో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ, ఉద్యోగాలు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఆర్డి విభాగం చైర్మన్ రామాంజనేయులుతో పాటు ఎన్నారై విభాగం ఇన్‌ఛార్జ్ డాక్టర్ వేమూరు రవికుమార్ ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు. వారికి ఉద్యోగ నియామక నిమిత్తం లభించిన ఆఫర్ లెటర్లను అందజేశారు. రాష్ట్రంలోని యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ల సూచనల మేరకు శిక్షణ ఇచ్చారు.





## పేదలపై కక్షతోనే పెన్షన్ల తొలగింపు: కాల్వ శ్రీనివాసులు

రాష్ట్రంలో సుమారు రెండు లక్షల మంది నిర్భాగ్యుల సామాజిక పెన్షన్లను అన్యాయంగా తొలగిస్తున్నారని మాజీ మంత్రి, కాల్వ శ్రీనివాసులు మండిపడ్డారు. ఫించన్ల తొలగింపునకు నిరసనగా సోమవారం రాయదుర్గం మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అక్కడ ధర్నానుద్దేశించి ప్రసంగించారు. సాంకేతిక కారణాలతో పేదల ఫింఛన్లను రద్దు చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. అధికారుల ప్రతిపాదనల మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 20వేలమంది పెన్షన్లకు దూరమవుతారని చెప్పారు. ఒక్క రాయదుర్గం పట్టణంలోనే 683 పింఛన్లను తొలగిస్తున్నారన్నారు. పెన్షన్ల ద్వారా వృద్ధులకు ఆర్థిక సాయం అందించే బృహత్కార్యానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. తరువాత పించను సొమ్మును రూ.200 నుండి రూ.2వేలకు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో 45 ఏళ్లకే మహిళలకు ఫించన్ సౌకర్యం కల్పిస్తానని చెప్పి మోసం చేశారని చెప్పారు. రూ.2వేల ఫింఛన్‌ను రూ.3వేలు చేస్తానని అవ్వ తాతలకు ద్రోహం చేసిన అపకీర్తి జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని విమర్శించారు. కార్యక్రమంలో పసుపులేటి నాగరాజు, కురుబ హనుమంతు, లాలేప్ప, హనుమంత రెడ్డి, కురుబ ప్రశాంతి, బళ్లారి జ్యోతి, పోరాళ్ల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

## సంక్షిప్తం

### నిరసన

బాపట్ల జిల్లా అద్దంకిలో మోకాళ్లపై కూర్చొని 108 సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. తమను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

### ముట్టడి

చంద్రబాబు పర్యటన సందర్భంగా కావలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా మున్సిపల్ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో టిడిపి శ్రేణులు కమిషనర్ శివారెడ్డి ఇంటిని ముట్టడించాయి.

### కరోనా

దేశవ్యాప్తంగా 24 గంటల్లో 196 కరోనా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం దేశంలో 3,428 మంది కరోనా చికిత్స పొందుతున్నారు. రికవరీ రేటు 98.8 శాతం గా వున్నది.

## హెచ్చరిక

కృష్ణాజిల్లా పెద్దపుటుపల్లి ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తానా చైతన్య స్రవంతి, ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు పరీక్షలు చేశారు. రైతులకు చైతన్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. టీడీపీ నేతలు కంభంపాటి రామ్మోహన్ రావు, కూన రవికుమార్, దేవినేని ఉమామహేశ్వరరావు, కేశినేని శివనాథ్, కొనకళ్ళ బుల్లయ్య తదితరులు



LISTEN

కృష్ణాజిల్లా పెద్దపుటుపల్లిలో తానా ఆధ్వర్యంలో వైద్య శిబిరం, రైతులకు కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కంభంపాటి, దేవినేని, కేశినేని శివనాథ్ తదితరులు

వేడుక

## చంద్రబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు



తాము ఏ కాలనీకి వెళ్లినా గ్రామానికి వెళ్లినా పింఛన్లు, రేషన్ కార్డులు తొలగిస్తున్నారన్న విషయం చెబుతుంటే ఆవేదన కనిపిస్తోందని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్లు రేషన్ కార్డులు తొలగింపుపై ప్రజా ఉద్యమం చేపడతామని శ్రీరామ్ తెలియజేశారు.

ప్రతిపక్షల భేటీ

## టిడిపి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం

టిడిపి ఆధ్వర్యంలో 'స్టేట్ టెర్రరిజం-ప్రజాస్వామ్య పరిరక్షణ' అన్న అంశంపై మంగళవారం విజయవాడలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వర రావు తెలిపారు. సమావేశంలో గత మూడేళ్లలో జరిగిన అరాచకాలపై చర్చించనున్నట్లు చెప్పారు. సమావేశం లో చర్చించి భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు.